# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## మంచిర్యాల

## కుమ్రం భీం ఆసిఫాబాద్

గురువారం 23 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 23, 2023

MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD

పేజీలు PAGES : 12


### ధర్నాలు, రాస్తారోకోలు మర్చి పోలే..

బెజ్జూర్, నవంబర్ 22: కాంగ్రెసోళ్ల పాలనలో కరెంట్ కష్టాలపై ధర్నాలు, రాస్తా రోకోలు చేసిన సంగతులు ఇంకా మర్చిపోలే. కరెంట్ రాకుండా గంటల తరబడి ఎదురు చూస్తూ తీగలపై బట్టలు ఆరేసిన రోజులు ఇంకా మాకు గుర్తున్నయ్. కరంట్ ఇయ్యకుండా ఎంత గోస పెట్టిర్రో రైతు కుటుంబాలను ఆడిగితే చెబుతరు. గీళ్లకు మళ్లా ఓట్లేసి మురవల్నా.. మా బాధలు తొలగించి, మాకు కష్టం లేకుండా 24 గంటలు కరెంట్ ఇస్తే, కాంగ్రెసోళ్లకు ఎందుకు కండ్ల మంటనో తెలియడం లేదు. ఇగ కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే మూడు గంటలే కరెంట్ ఇస్తరని అందరికీ ఎరుకయినది. ఇగ వాళ్లకెట్ల ఓటేస్తరు. వాళ్లను ఊళ్లకు రానిచ్చేడే ఎక్కువ. నష్టం చేసే కాంగ్రెస్‌ను నెత్తికెక్కించుకోం.

**- కావుడె ఈశ్వరయ్య, (నాగుల్వాయి)**



### ‘చేతి’రాతతో మా తలరాత మారుస్తరా..?



ధరణి తొలగిస్తే మళ్లీ చేతిరాత రికార్డులు వస్తాయి. అప్పుడు ఇష్టం వచ్చినట్లు భూ తగాదాలను సృష్టించి లబ్ధి పొందాలని కాంగ్రెస్ దళారులు చూస్తున్నరు. ఆన్‌లైన్ ఉంటే రైతులకు మంచి జరుగుతదని వాళ్లకు కూడా తెలుసు. అది మాత్రం నచ్చదు. సామాన్యులను అరిగోస పెట్టి మళ్లీ దళారులను తీసుకొద్దామని కాంగ్రెసోళ్లు కథలు పడుతున్నరు. వాళ్లను తెలంగాణ ప్రజలు క్షమించరు. గతంలో తెలంగాణ ఇయ్యక ఎంతో మంది ప్రాణాలు బలి తీసుకున్నరు. గిప్పుడు ధరణి తీసేసి మళ్లీ తెలంగాణ పల్లెల్లో గొడవలు పెట్టాలని చూస్తున్నరు.

**-కొట్రెంగి లస్మయ్య, గంగాపూర్, చింతలమానెపల్లి మండలం**

# కాంగ్రెస్ ‘కాలం’.. పదేండ్లు వెనక్కే..

## కౌలుదారు ‘కాలమ్’తో అరిగోస తప్పదు..

- అధికారులు, కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితి మళ్లీ రావొద్దు..
- రైతుల తలరాతలు మార్చే హక్కు ఇంకొకడికి ఎందుకియ్యాలే..
- పైరవీలు, కొట్లాటలు, గొడవలు మాకెందుకు?

.. మధ్యపేజీలో

**‘కాంగ్రెస్ ‘కాలం’ వస్తే..** ధరణి రద్దయితది. డిజిటల్ రికార్డులు మాయమై రాత పుస్తకాలు ప్రత్యక్షమైతయ్. 31 కాలమ్స్ వస్తయ్. మళ్లా పటేల్, పట్వారీ వ్యవస్థ వస్తది. ఎవరు లంచమిస్తే వారి పేరుమీద భూములు పట్టాలైతయ్. రాత్రికి రాత్రే కౌలుదారు భూ యజమానిగా మారుతడు. ఈ విషయం భూ యజమానికి తెలియకుండానే జరిగిపోతది. ఇగ, కొట్లాటలు, గొడవలు మొదలై పల్లెలు రక్తపాతమవుతయ్. పైరవీకారులు పుట్టుకొస్తరు. పొలం పనులు వదిలి పెట్టి ఆఫీసులు, దళారుల చుట్టూ తిరగడానికే సరిపోతది. పదేండ్లు వెనక్కి వెళ్తం.’ అని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నరు. కాంగ్రెసోళ్లు ధరణిని రద్దు చేస్తే మేం వారి భరతం పడుతామని, బుద్ధి చెప్పి తీరుతామని శపథం చేస్తున్నరు. సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణితోనే భూములకు రక్షణ ఉందని హ్యాపీగా తెలుపుతున్నరు.

**- కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 22(నమస్తే తెలంగాణ)**

# ..ఎందుకివ్వాలి ఒక్క చాన్స్

.. మధ్యపేజీలో

## గిప్పటికే పదకొండు సార్లిచ్చి నిండా మునిగినం..

- ఏం ఒరుగబెట్టిన్రు.. మమ్మల్ని అప్పుల పాలు జేసిన్రు..
- ఎవుసం వదిలేసి కుటుంబం అంతా కూలీలుగా మారినం..
- గిప్పడేమో మళ్లా మూడు గంటల కరెంటని వస్తున్నరు..
- 10 హెచ్‌పీ మోటర్లు పెడితే లచ్చ ఖర్సయితది.. మీరిస్తరా..
- కాంగ్రెస్ నాయకులను ప్రశ్నిస్తున్న రైతన్నలు..

**‘కాంగ్రెస్ నాయకులారా..** ఒక్క చాన్స్.. ఒక్క చాన్స్ ప్లీజ్ అంటూ వంగి వంగి దండాలు పెడుతున్నరు. ఒక్కసారి గతం గుర్తు చేసుకోండి.. గిప్పటికే పదకొండు సార్లు ఇచ్చాం.. ఏం వెలుగబెట్టిన్రు. మాకు ఒక్క పనిజేయలే. అసలు పట్టించుకోలే. పైగా కక్ష గట్టి ఎరువులు, విత్తనాలు, సామగ్రి ధరలు పెంచి అప్పులపాలు జేసిన్రు. కోలుకోలేని దెబ్బతీసిన్రు. ఎవుసం అంటేనే విరక్తి చెందేలా చేసిన్రు. ఏడు గంటల కరెంటిచ్చి సావులకు కారణమైన్రు. గిప్పుడేమో ఎలచ్చన్లు వచ్చినయని మూడు గంటలే సరిపోతదని సన్నాయి రాగాలు పలుకుతుండ్రు. అసలు మీది ఎద్దు, ఎవుసం తెలిసిన ముఖమేనా.. కేసీఆర్ సారు 24 గంటలు ఉచితంగా కరెంటివ్వడంతో వ్యవసాయం పండుగైంది. ప్రతి ఇల్లు ధాన్యపురాశులతో కళకళలాడుతున్నది. ఇగ, మనం వాడేది 3,5 హెచ్‌పీ మోటర్లే. మీరేమో 10 హెచ్‌పీ పెట్టుకోమంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు మన వద్ద ఎవుసానికి ఎక్కడైనా వాడుతున్నరో చూపించున్రి. దానితో నష్టాలు తెలుసా? పెట్టుకోమనంగనే సరిపోతదా.. అవగాహన లేకుండా ఇంకోసారి మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతాం.. మీరు గెలిచేది లేదు.. సచ్చేది లేదు..’ అని రైతన్నలు కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరుగుతున్నరు. ఈ క్రమంలో ‘నమస్తే’ ప్రత్యేక కథనం రైతుల అభిప్రాయాలతో..

.. మధ్యపేజీలో

**- కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 22(నమస్తే తెలంగాణ)**






